తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 77 పేజీలు - 6 ఆదివారం 09 ఫిబ్రవరి 2025

ఢిల్లీలో మార్పు కోరుతూ ప్రజల తీర్పు

- మీడియా సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8:ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అక్కడ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఢిల్లీని తాగుబోతుల అడ్డాగా మార్చిన ఘనత కేజ్రీవాల్‌దని అన్నారు. శనివారం ఈటెల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడుతూ.. ఇది ఢిల్లీ ప్రజల స్పష్టమైన తీర్పు అని తేల్చిచెప్పారు. ఢిల్లీ ప్రజల బతుకులు మారాలంటే బీజేపీ అధి కారంలోకి రావాలని ఈ తీర్పునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి 400 సీట్లు ఇవ్వనందుకు ప్రజలు బాధపడుతున్నారు. అందుకే ఆ తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం అందిస్తున్నారు ప్రజలు. ఢిల్లీలో కేజీవ్రాల్ బాగుపడ్డాడు తప్ప.. పేద ప్రజల బతుకులు మారలేదు. గల్లీ గల్లీలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేశారు. ఢిల్లీని తాగుబోతు రాష్ట్రంగా మార్చిన ఘనత కేజీవ్రాల్‌ది. లిక్కర్ స్కాం తో ఢిల్లీ ప్రజలు తలదించుకున్నారు.

ఢిల్లీ పీఠంపై కమలదళం

- ఇక డబుల్ ఇంజన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మధ్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా వివరాలు 2లో

ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందన్న రాహుల్

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వివరాలు 2లో

మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

- పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08: తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సర్దార్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు

అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా వివరాలు 2లో



స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

- జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ వివరాలు 2లో

కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8:సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నా డని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే వివరాలు 2లో

కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం

- అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇసి వివరణ

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ వివరాలు 2లో

అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్య మాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మా ర్పీఎస్ పేరు తీయకుండా అవమానిం చారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకు న్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూ నియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో వివరాలు 2లో

అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

- ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి

త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

- కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 08: భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీ హైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వర లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టా లెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది వివరాలు 2లో

ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు . 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా..ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీ టు కూ డా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవ లేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిప క్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థు లకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తేఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు నోటీసులు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచ రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వ కంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

- డబ్బులు పడకపోతే అధికారులను సంప్రదించాలని సూచనలు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా..? రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా ? చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు. అంతేకాక కొత్తగా అంటే జనవరి 1 వరకు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో మరి కొంత మంది అన్నదాతలకు రైతు భరోసా అందనుంది.

ఢిల్లీ పీఠంపై కమలదళం

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజీవ్రాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజీవ్రాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి అతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి బ్రేక్ వేసినట్లు వస్తున్న వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. కొత్త రేషన్ కార్డుల జారీపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది.

అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

(మొదటి పేజీ తరువాయి)

జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏసీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026-27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంభనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయా లన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

● ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి8: అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజీవ్రాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజీవ్రాల్ నాయకత్వంలోనే దిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై దిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజీవ్రాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజీవ్రాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని దిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజీవ్రాల్ పాలనలో దిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజీవ్రాల్ ఇరుక్కుపోయి దిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజీవ్రాల్ విధానాలను దిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

విజ్ఞాన యాత్రకు దంతాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

- ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి

తొలి అక్షరం/దంతాలపల్లి ఫిబ్రవరి 08: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి శనివారం ఎనిమిది,తొమ్మిది తరగతి విద్యార్థులకు ఎక్స్ ప్లోజర్ విజిట్ లో భాగంగా నాగార్జున సాగర్ కు విద్యార్థులను తీసుకుని వెళు తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి తెలియజే సారు, బస్సులకు కొబ్బరికాయ కొట్టి విజ్ఞాన యాత్రను ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ,విద్యార్థులకు సామాజిక,విజ్ఞ అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం కోసం ఈ విజ్ఞాన యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ గుప్త,నెహురూ రాములు, ఉపధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారూ.

ఢిల్లీలో బిజెపి విజయం... మండల కేంద్రంలో విజయోత్సవాలు

తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాయిని అనూష –అశోక్ ఆధ్వర్యంలో ఢిల్లీ కోట గడ్డమీద 27 సంవత్సరాల తర్వాత కాషాయ కమలం జెండా ఎగిరిన శుభ సందర్భంగా, నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. బాణసంచా కాల్చుకుంటూ మిఠాయిలు పంచడం జరిగింది. ప్రపంచ దేశ నాయకులు పొగిడినటువంటి మోడీ ని దుర్భాషలాడిన ప్రతి ఒక్క నాయకునికి చెంపపెట్టు లాంటిది ఈ విజయం లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్నటువంటి అమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు కర్రి కాల్చి వాత పెట్టినట్టయింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య ,దామచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సింగారపు సురేష్, అంబాల రాంగోపాల్, రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్ లావుడియా శ్రీనివాస్ లావుడియా లపతి , కాసుల రంజిత్, కందుకూరి వెంకన్న, బొమ్మన పెల్లి జయప్రకాష్, మల్లం మల్లేష్, కుడి కాల సుధీర్, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు, చిన్న కొర్పోల్ గ్రామంలో బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పంచడం జరిగింది. మండల అధ్యక్షులు నాయిని అశోక్ మండల నాయకులు జమ్ముల సుధాకర్, మల్లేష్, ఇండ్ల యాకన్న, కొయ్యడ అశోక్, ఇండ్ల సతీష్, అన్నబోయిన రమేష్, అన్నబోయిన ప్రశాంత్, మారబోయిన మురళి, కేతిరి శేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నర్సంపేట డివిజన్‌లోని రైస్ మిల్లులను తనిఖి చేసిన సివిల్ సప్లయ్ శాఖా బృందం

తొలి అక్షరం/ఫిబ్రవరి 8 (నర్సంపేట): నర్సంపేట పట్టణంలోని పలు రైస్ మిల్లులపై రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖా ఆదేశానుసారం దేవేందర్ సింగ్ చౌహాన్,ఐ పి ఎస్ కమిషనర్ అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాను ప్రకారం,సివిల్ సప్లైఅండ్ విజిలెన్స్,అండ్ టాస్క్ ఫోర్స్ శశిధర్ రాజ్ రిటైర్డ్ ఎస్సి అధ్వర్యంలో,నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను సివిల్ సప్లయ్ శాఖా బృందం సభ్యులు ప్రభాకర్,ఓ ఎస్ డి,శ్రీధర్,డీస్పీ,పండరి సి ఐ, రాఘవేందర్,వసంత్ కుమార్ అను వారు కలిసి రైస్ మిల్లులను తనిఖి చేసి వారికి తగు సూచనలు చేసినారు,ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. తనిఖీల్లో నర్సంపేట సీఐ రమణమూర్తి దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ నర్సంపేట ఎస్సైలు రవి కుమార్ అరుణ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనలో వనరుల వృద్ధే కీలకం

- రాజకీయ ప్రయోజనాల కోసమే ఉచితాలు
- రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది
- సంక్షేమం
- సమగ్రాభివృద్ధే పాలకుల లక్ష్యం కావాలి
- తెలంగాణలో మొత్తం జనాభా 3 కోట్ల 83 లక్షలు
- రాష్ట్రంలో మొత్తం కుటుంబాల సంఖ్య కోటీ 17 లక్షల 44 వేల 954
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు,సామాజిక వేత్త పింగళి వెంకటేశ్వర రావు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి8: 2014వ సంవత్సరంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత అమలులో ఉన్న రేషన్ కార్డుల సంఖ్య 89 లక్షల 21 వేల 907.అందులో లబ్దిపొందుతున్న వారి సంఖ్య 2 కోట్ల 70 లక్షల మంది.బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కారణాలతో 2014 తర్వత 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులను రద్దు చేసింది.ఇక పోతే నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం గత పదేళ్ల కాలంలో తెలంగాణలో పేదరికం తగ్గింది.2015-16 లో రాష్ట్రంలో పేదరికం నిష్పత్తి 13.18 శాతం.2019-21 నాటికి పేదరికం 5.88 శాతానికి తగ్గింది.అదే 2022-23 ఆర్థిక సంవత్సరాంతానికి తెలంగాణలో పేదరికం కేవలం 3.76 శాతంగానే నమోదయింది.2015-2016, 2019-2021 గణాంకాలను పరిగణలోకి తీసుకొని 2022-2023 లో పేదరికం 3.76 శాతంగా ఉంటుందని అంచనా వేసినట్లు నీతి ఆయోగ్ పేర్కొంది.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల జారీకి తెరలేపింది.ప్రాథమిక అంచనా ప్రకారం కొత్తగా 6 లక్షల 68 వేల 309 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయవలసి ఉంటుందని పౌరసరఫరాల సంస్థ అంచనా వేసింది.ఈ మేరకు కార్డులు జారీ చేసిన పక్షంలో 11 లక్షల 65 వేల 52మంది లబ్దిపొందుతారని భావస్తుంది.ఇప్పటికే లబ్ది పొందుతున్న వారితో కలిపితే తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారుల సంఖ్య 2 కోట్ల 85 లక్షల వరకు ఉంటుంది.అంటే మొత్తం రాష్ట్ర జనాభా 3 కోట్ల 83 లక్షల మందిలో 2 కోట్ల 85 వేల తెల్ల రేషన్ కార్డుతో ప్రయోజనం పొందడానికి అర్హులుగా గుర్తించడం జరుగుతుంది.తెలంగాణలో పేదరికానికి, పేదల కోసం ఇచ్చే తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల సంఖ్యకు పొంతన ఉండటం లేదు.ఉచితాలు, ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల పొందాలనుకుంటున్న వారు రాష్ట్ర జనాభాలో 80 శాతానికి పైగా ఉన్నందుననే రేషన్ కార్డులకు డిమాండ్ ఏర్పడుతుంది.రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ వర్తింపు, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో కొత్తగా రేషన్ కార్డుల జారీకి డిమాండ్ పెరుగుతోంది.ఇక మీదట రేషన్ కార్డులపై సన్న బియ్యం సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు రేషన్ కార్డు కోసం ఆశపడుతున్నారు.బహిరంగ మార్కెట్ లో సన్న రకం బియ్యం కిలో 50 నుండి 56 రూపాయల వరకు ఉండటంతో పట్టణ వాసులు, మధ్య తరగతి వర్గాలు రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకోవాలని ఆలోచిస్తున్నారు.పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలకు తెల్ల రేషన్ కార్డుదారులను అర్హులుగా గుర్తించడంతో కూడా రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది.బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కారణాలతో 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులను రద్దు చేసింది.అందులో 2 లక్షలకు పైగా రేషన్ కార్డుదారులు తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారు.బ్రతుకు దెరువు కోసం కారు కొన్న వారికి, ద్విచక్రంవాహనం కలిగి ఉన్న వారికి ఉన్న రేషన్ కార్డులను ప్రభుత్వం తొలగించింది.హైదరాబాద్ లో టాక్సిలు నడుపుతున్న అనేక మంది ఈ విధంగా రేషన్ కార్డులను కోల్పోయారు.అల్పాదాయ వర్గాల్లో అత్యధికులు రేషన్ కార్డుల రద్దు నిర్ణయానికి గురి కావలసి వచ్చింది.వారంతా ఇప్పుడు రేషన్ కార్డులు కావాలని అడుగుతున్నారు.రద్దయిన కార్డులను రెన్యూవల్ చేయాలనే వారి సంఖ్య కూడా లక్షకు పైగానే ఉందని పౌరసరఫరాల సంస్థ పేర్కొనడం గమనార్హం.**రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది:** ఉపాధి అవకాశాలుల సన్నగిల్లుతున్నాయి. పేదల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతుంది. వ్యయం పెరుగుతోంది.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానం సామాన్య ,మధ్యతరగతి వర్గాలను ఆర్థికంగా కృంగదీస్తుంది.ఏది కొనాలన్నా, ఎంత తక్కువ ధర వస్తువు కొనాలన్నా,చివరికి ఆసుపత్రి వైద్యం, నిత్యావసర మందులపై కూడా ప్రభుత్వాలు భారీ మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నాయి. ఉచితాల పేరుతో పేదలకు ఇచ్చేదానికంటే కూడా రక రకాల పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేస్తున్న పన్నులే అధికమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.పాలకులు సంక్షేమ రాజ్యం స్ఫూర్తిని విస్మరించి వ్యాపార రాజ్యం విధానాలను ఆచరించడంతో అడుగడుగున పేదలపై భారాలను మోపుతున్నారు.సంపన్నులకు ప్రయోజనాలు కల్పిస్తునే పేదలపై భారాలు మోపడంతో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న పేద కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి.ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం చేస్తున్న ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇవ్వక పోవడానికి బహుళ పన్నుల విధానాలే కారణం అని భావన కలుగుతుంది.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి.పేదరికం,

అల్పాదాయ, మధ్యతరగతి వర్గాలకు కార్డులు అందాలి. వారందరికీ సన్న బియ్యం అందాలి.రేషన్ కార్డు ద్వారా పేదల కోసం అమలు జరుపుతున్న అంక్షేమ, అభివృద్ధి పథకాలను వారి చెంతకు చేర్చాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమీలన్ని రేషన్ కార్డుతో ముడిబడి ఉన్నాయి.అత్యధికుకు రేషన్ కార్డు లేక పోవడంతో ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం లేదు. **అల్పాదాయ వర్గాలు:** పేదరికం-మధ్యతరగతి వర్గాల మధ్య నలిగి పోతున్నాయి: స్థిరాస్థులు ఉన్న నగర, పట్టణ వాసులు నెలవారి ఆదాయం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులను కూడా ప్రభు త్వాలు పరగణలోకి తీసుకోవాలి. ముఖ్యంగా అల్పాదాయ వర్గాల ప్రయోజనాలు పరిరక్షించే విధంగా రేషన్ కార్డుల జారీ పార దర్శకంగా జరగాలి. **రాజకీయ పార్టీలకు పేదల ఓట్లే ప్రామా ణికం:** లక్షలు, కోట్ల రూపాయల ప్రయోజనం పొందుతున్న ఉన్నత వర్గాల ఓట్లతో రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడం లేదన్నది జగమెరిగిన సత్యం.పేదల ఓట్లే గెలుపోటములను నిర్ణయిస్తున్నాయి.అలాంటి పేదలకు పాలకులు ఏదో చేస్తున్నా మనే ప్రచారం చేయకుండా నిజంగా పేదరికాన్ని ఏ మేరకు నిర్మూలించగలిగామనే ప్రశ్న వేసుకుంటే రేషన్ కార్డులకు, ఉచితా లకు ప్రజలు ఆశపడే పరిస్థితి ఉండదు.వనరుల వృద్ధి, ఉత్పా దకత, ఉపాధి అవకాశాల పెంపు లాంటి చర్యలు మాత్రమే పేదరికాన్ని నిర్మూలించగలవు.వనరులను వృద్ధి చేసి ప్రతి మనిషి కి పని కల్పించిన పక్షంలో ఉచితాల పేరుతో ఖజానాను ఖాళీ చేసే పరిస్థితి ఉత్పన్నం కాబోదు. ప్రజలు సంక్షేమ రాజ్యాన్ని, సమగ్ర ప్రగతిని కోరుకుంటారు. ప్రజల కలలను బాధ్య తగా తీ సుకొని నెరవేర్చే విధంగా పాలకులు వ్యవహరించాలని ఆశిద్దాం.

- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు, సామాజిక వేత్త పింగళి వెంకటేశ్వర రావు

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- దరఖాస్తుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుంది
- ప్రజా పాలన..గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా
- సంక్షేమ పథకాల అమలుకంటే కోతల పైనే దృష్టిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- 14 నెలల పాలనలో అభివృద్ధిలో వెనకెళ్లిన తెలంగాణ రాష్ట్రం
- బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు పథకాల అమలు జరిగింది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి8: దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశ్నించారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ పని అయోపోయిందనీ అన్నారు.మొన్న మహారాష్ట్ర, ఇయ్యాల ఢిల్లీలో ఎక్కడా ప్రజలు పట్టించుకోలేదనీ అన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో ఇక్కడా అదే జరుగుతుందని జ్యోస్యం చెప్పారు.ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు.పంటలకు నీళ్లు ఇయ్యలేని ప్రభుత్వం ఇప్పుడు ఉన్నదని అన్నారు.రేషన్ కార్డులకు మీ సేవా దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజా పాలనలో దరఖాస్తులు,కుల గణనలో వివరాలు సేకరించి గ్రామ సభల పేరిట డ్రామా చేస్తున్నారని ధ్వజమెత్తారు.పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన డ్రామానా అని పేర్కొన్నారు.ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? అని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్తం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగిందనీ గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తూ..జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు అని పేర్కొన్నారు.పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దృష్టి ఉందన్నారు.దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం వెనకెళ్ళిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగలపల్లి శ్రీనివాస్,ఎంపీటీసీ తూర్పటి అంజయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వర రావు,బిఆర్ఎస్ పార్టీ తొర్రూరు మండల పసుమర్తి సీతారాములు,పట్టణ అధ్యక్షులు బిందూ శ్రీనివాస్,తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

సేవ' కు దగ్గిన ఫలితం

● అందరి వాడుగా మంచి గుర్తింపు ● తన వాళ్లకు ఆపధ ఎదురైతే..తనూన్నానంటూ ధైర్యాన్ని పెంచే యువకుడు ● బిసిలు అంతా ఏకమైన సమయం ఆసన్నమైంది ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా దుండి మురళీ ముదిరాజ్ ● వర్గ విభేదాలు ఇక వద్దు.. కలిసి ఉంటే కలదు సుఖం ● మండలంలోని గుర్తింపు కలిగిన బి.సి. యువ నాయకుడు దుండి మురళి ముదిరాజ్‌గా గుర్తింపు ● రాష్ట్ర, జిల్లా స్థాయి ఇచ్చిన ఈ గౌరవాన్ని వన్నె తెస్తానని హామీ ● ఆర్ కిష్టయ్యకు కృతజ్ఞతలు తెలిపిన మురళీ ముదిరాజ్

తొలి అక్షరం/చిన్న గూడూరు ఫిబ్రవరి 8: జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిన్న గూడూరు మండల అధ్యక్షునిగా పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి మురళి ముదిరాజ్ ఎన్నికయ్యారు. మురళి ముదిరాజ్ మాట్లాడుతూ నేను ఇన్ని రోజులు అనేక సేవా కార్యక్రమాలు అనేక ప్రజా ఉద్యమాలు చేసినందుకు ఈరోజు ఈ అవకాశం వచ్చిందని చెప్పారు. అంతేకాకుండా మండలంలోని బీసీలు అంతా ఏకమై మనమెంతో మనకంత వాటా వచ్చేంతవరకు ముందు వరుసలో ఉండి కొట్లాడుతానని నాపై నమ్మకంతో ఈ బాధ్యత కట్టబెట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ స్వామి, రాష్ట్ర నాయకులు లాలయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా బీసీలు అంతా కూడా ఏకం కావాలని బీసీ కులగలనా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణిచివేస్తుందని, బీసీల సత్తా చాటాల్సిన టైం దగ్గర్లోనే ఉందని అన్నారు. రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, ఆదేశాల మేరకు అనేక బీసీ ఉద్యమాలు నిర్వహిస్తానని అన్నారు. మండలంలో కూడా బీసీలను ఐక్యం చేసి బీసీల సత్తా చాటుతామని అన్నారు. అంతేకాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనవరాలి మహోత్సవం సందర్భంగా మొక్క నాటిన సమ్మయ్య

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వనప్రేమికుడు నల్లగొండ జగదీశ్వరి- సమ్మయ్య ల పుత్రిక,అల్లుడు బిర్రు సాత్విక-సత్యం ల గారాల పట్టి చిన్నారి "శాన్విక" నామకరణ మహోత్సవాన్ని సమ్మయ్య ఇంటి ఆవరణలో ఘనంగా నిర్వహించిన అనంతరం మామిడి మొక్కను చిన్నారితో నాటించారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూమానవ మనుగడలో చెట్లు ఎంతో దోహదపడుతున్నాయని, చెట్లు మానవులకు విడదీయరాని సంభందం వలె తన మనవరాలు శాన్విక జీవితం 'మూడు పువ్వులు-ఆరుకాయలు'వలె వర్ధిల్లాలని దీవించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నెక్కొండ బ్రాండ్ షాప్ మిత్రులు యాకన్నా,పాషా,బిక్షపతి,వెంకన్న సార్,సునీల్ గౌడ్,ప్రసాద్ గౌడ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై వికసించిన కాషాయపు జెండా

● ప్రధాని మోదీ సారధ్యంలో మరో అద్భుత విజయం.

● ఢిల్లీ ప్రజలకు ప్రత్యేకధన్యవాదాలు.

● గుగులోతు స్వరూప.(బిజెపి)రాష్ట్ర నాయకురాలు

తొలి అక్షరం/ఫిబ్రవరి 8 (నర్సంపేట): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో భారత దేశ పురోగా భివృద్ధిని సాధ్యపడుతుందని.ఢిల్లీ ప్రజలు (బిజెపి)భారతీయ జనతా పార్టీకే పట్టం కట్టారని.నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు పోటీగా భారత దేశానికి అత్యున్నత స్థానాన్ని కనిపిస్తూ..శ్రమిస్తూ..ఉన్నారని అలా చేయగలిగిన సామర్థ్యం ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్రమోదీనని సరికొత్త పథకాల రచనతో దేశ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని.బిజెపి రాష్ట్ర నాయకురాలు గుగులోతు స్వరూప తెలియజేశారు.అదేవిధంగా దాదాపు దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి ఇప్పట్లో లేదని,అబద్ధపు హామీలు, ఇస్తూ ప్రజలు మభ్యపెడుతూ ఇటు రాష్ట్రంలో మరియు కేంద్రంలోనీ ప్రజలు పసిగట్టారని అందుకు ఈరోజు ఢిల్లీలో ప్రజలు తగ్గ బుద్ధి చెప్పారని చివరకు కాంగ్రెస్ పార్టీకి మిగిలింది గాడిది గుడ్డేనని తెలియజేశారు.అంతే కాకుండా భారతీయ జనతా పార్టీ అంటేనే నమ్మినటు వంటి సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని దేశ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని భావించే బాధ్యతా యుత పార్టీ అని తెలియజేశారు అదే విధంగా ప్రధాని మోదీ అలుపెరుగని శ్రమ,కృషి,పట్టుదల కలిగినటువంటి నాయకుడని.అందుకు నిదర్శనంగా ఢిల్లీ ప్రజలు నరేంద్ర మోడీపై ఉన్న విశ్వాసాన్ని ఢిల్లీ చరిత్రలో నిలిచిపోయే చారిత్రక ప్రజా తీర్పుని అందించారని,అందుకు ఢిల్లీ ప్రజలకు నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

● కేసు నమోదు చేసిన నర్సంపేట పోలీసులు

తొలి అక్షరం/ఫిబ్రవరి 8 (నర్సంపేట): నర్సంపేట పట్టణంలోని కమ్మపల్లి గ్రామంలో విశ్వసనీయ సమచారం ప్రకారం రాయపురి మల్లయ్య ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వాని కి తెలియచేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినారని తెలియగా అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా జెసిబి, సహాయం రాయపురి కట్టయ్య,కమ్మపల్లి గ్రామం,ప్రస్తుతం శాంతినగర్ నర్సంపేట,వేణు గోపాల్ (వరంగల్) గడ్డం నరేందర్ (కమ్మపల్లి) గొడుగు నగేష్(మొండ్రాయి) కన్నెబొయిన పెద్ద రాజు (మొండ్రాయి) కసంమల నరేష్,(నాచినపల్లి) తుమ్మ వినోద్ కుమార్(శివాలయం గుడి కాశిబుగ్గ వరంగల్),నాంపల్లి రామ కృష్ణ(కొత్తూర్ జెండా హన్మకొండ,) (బిక్షపతి వరంగల్,)శ్యాం మరియు మరికొంత మంది కలిసి శనివారం ఉదయం తెల్లవారు జామున 10గంటల నుండి 02.30 గంటల వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడు నందు గుప్త నిధుల కోసం జెసిబి సహాయంతో తవ్వకాలు చేయగా మండల గిర్దవార్ అయిన మొహమ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని తవ్వకాలకు ఉపయోగించిన ఒక జెసిబి మరియు నిందితుల యొక్క ఒక కారు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని పోలీసులు తెలియజేశారు.

గూడూర్ సందీప్ ఆధ్వర్యంలో బిజెపి గెలుపు సంబరం

తొలి అక్షరం/ఫిబ్రవరి 8(నర్సంపేట): నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట రోడ్డు చౌరస్తాలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలో బిజెపి విజయం సాధించిన సందర్భంగా గూడూరు సందీప్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు,స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ...బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ...బిజెపికి జై కొట్టిన ఢిల్లీ ప్రజలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటు వంటి అభివృద్ధి ఇందుకు నిదర్శనమని ఢిల్లీ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని భారతమాత భవిష్యత్తుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యే వారసుడని తెలియజేశాడు.అంతే కాకుండా బీజేపీ యొక్క కృషి పట్టుదల నిబద్ధతతో పనిచేసే నాయకులతో ఉన్న పార్టీ సభ్యులతో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలందరికీ నమ్మకం ఉన్న కారణంగానే ఇంతటి ఘనవిజయాన్ని అందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహారాములు, రూరల్ మండల అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్,సీనియర్ నాయకులు రవీందర్ సింగ్,కొమల్ రెడ్డి లక్ష్మీనారాయణ,మురహరి విజయ్ బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మహేష్ గౌడ్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్,మల్యాల సాంబమూర్తి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు, తదితర లు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కోసం విరాళాల సేకరణ

● కల్వలకు చెందిన రాజేష్, హేమలత దంపతుల కృషితో రూ.3.2లక్షలు అందజేత ● దాతల సహకారాన్ని అభినందించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

తొలి అక్షరం/కేసముద్రం ఫిబ్రవరి 8: రక్తానికి సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యం కోసం కల్వలకు చెందిన దంపతులు భారీ మొత్తంలో విరాళాలు సేకరించి తమ దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గార వినోద్ కుమార్, విజయ దంపతుల కుమార్తె విశృత ప్రియాన్ని రక్తానికి సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు విరాళాలను సేకరించారు. వీరు హైదరాబాద్ లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో పనిచేస్తున్నారు. తాము పని చేసే పాఠశాల సిబ్బంది, మిత్రులు, బంధువులు ఇలా తెలిసిన వారు 290 మంది రూ.12వేల నుంచి రూ.50ల వరకు స్వీకరించి రూ.3.13లక్షలను చిన్నారి పాప కోసం విరాళాలను సేకరించారు. ఈ విరాళాలను శనివారం కల్వలలో నిర్వహించిన కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా చిన్నారి కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గంట సంజీవరెడ్డి అప్పటికప్పుడు స్పందించి తన వంతు సహాయంగా రూ.5వేలు, గ్రామస్తుడు పొడేటి దినేష్ రూ.2వేలను అందజేశారు. మొత్తంగా బాధిత కుటుంబానికి రూ.3.2లక్షలను అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమంలో చూసి చిన్నారి వైద్య సహాయం కోసం బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ దంపతులు గతంలోనూ గ్రామంలో రెండు కుటుంబాలకు ఇలాగే సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. మానవసేవ మాధవసేవ అని, ఈ రోజుల్లో సమాజంలో పరోపకారం చేసేందుకు కొద్దిమందే ఉన్నారని, అలాంటి వారిని ప్రోత్సహిస్తే బాధితులకు మరిన్ని సహాయ సహకారాలు అందుతాయని కోరారు. ప్రభుత్వం తరఫున చిన్నారికి వైద్య సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతనూరి వెంకన్న, బొగ్గుల నాగయ్య, కాంగ్రెస్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కూరెళ్ళి సతీష్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, గంట బాలకృష్ణారెడ్డి, చింతనూరి రాజయ్య, చీకటి ఏలాద్రి, ఏదునూరి మహేందర్, పొడెటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు యాజమాన్య పద్ధతులు కీలకం..

● జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి మరియన్న..

తొలి అక్షరం/నెల్లికుదురు,ఫిబ్రవరి 8: ఉద్యాన వన పంటలో అగ్ని ప్రమాదల నివారణకు యాజమాన్య పద్ధతులు కీలకం కానుందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న సూచించారు.శనివారం మండలంలోని బంజర గ్రామంలో ఉద్యాన పంటలు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యల పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లాలో 75,681 ఎకరాలలో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నవని వీటిలో ప్రధానంగా ఆయిల్ పామ్ (8,000 ఎకరాలలో), మామిడి (13,011 ఎకరాలలో), మిర్చి (48,061 ఎకరాలలో), కూరగాయలు, అరటి, జామ, బొప్పాయి, నిమ్మ, పూలు ,మల్బరీ సాగులో ఉన్నాయన్నారు.ప్రతిఏటా ఆయిల్ పామ్, మామిడి, సపోటా, నిమ్మ, బొప్పాయి, అరటి, నెట్ హౌజులు, తదితర తోటలలో తరుచుగా అగ్ని ప్రమాదాలు జరుగు తున్నవని,అలాగే బిందు సేద్య పరికరాలు కూడా అగ్ని ప్రమాదంలో కాలిపోతున్నాయని, అగ్ని ప్రమాదాల బారి నుండి ఉద్యాన పంటలను, బిందు సేద్య పరికరాలను రక్షించుకోవాలని వాటిని గల కారణాలను, నివారణ చర్యలను రైతులు చేపట్టాలన్నారు.యాజమాన్య పద్ధతులు పాటించకుండా వదిలేసిన తోటలు అగ్ని ప్రమాద బారిన పడుతున్నవని, కలుపు, పిచ్చి పూల పొదలతో ఉండే పలు రకాల గడ్డి జాతి కలుపు మొక్కలు బాగా పెరిగి, అగ్ని ప్రమాదలకు కారణమ వుతున్నా యని,తోటల చుట్టూ మంటలు పెట్టుట, పంట వ్యర్థాలను కాల్చుట, మొదలైనవి వీటికి కారణాలుగా చెప్పవ చ్చన్నారు. తోట చుట్టూ ఫైర్ లైన్ ఏర్పాటు చేసుకోవాలని. ఆరు అడుగుల దూరంతో చుట్టూ ఎలాంటి ఎండిన ఆకులు, ఇతర వాటిని లేకుండా తీసివేయాలని, పొదులలో తేమ ఉండేలా చూసుకోవాలని, మల్చింగ్ చేసి, బిందు సేద్యం ద్వారా నీరు పెట్టాలని,ఎప్పటిక ప్పుడు కలుపు ను నివారించాలని, చెట్లకు ఉన్న పిచ్చి తీగలు, పిచ్చి దొండ తీగలు, ఎండు మండలు, కొమ్మలు, ఎండు పుల్లలు ఒకటి రెండు వర్షాల తరువాత తొలగించాలని, అవసరం లేనికొమ్మలు, గొడుగు కొమ్మలను కూడా వర్షా కాలంలో తొలగించా లని, ప్రూనింగ్, కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ చర్యలు తీసుకొని మొక్కను, చెట్టును ఒక క్రమ పద్ధతిలోపెంచి, కాయ కోతను కూడా సులువుగా చేసుకోవాలని అంతర పంటలు సాగు చేయాలని, ఎండు ఆకులు, ఇతర వ్యర్థాలను డీకంపోజర్ తో క్రుళ్లే విధంగా చేయాలని, పశు గ్రాసాలు పెంచాలని కూరగాయపంటలు సాగు చేయడం ద్వారా శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిం చడం ద్వారా వీటి నివారణ కు చర్యలు చేపట్టవచ్చని అన్నారు. సంబందిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పరామర్శ

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి8: వర్ధన్నపేట మండల పరిధిలోని పలు బాధిత కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లెల్లెల యాకనాథం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యాగనాథం భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం అదే గ్రామానికి చెందిన మల్లెపాక శివకుమార్ ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, టెంపుల్ చైర్మన్ బుచ్చిమల్లు,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మల్లెపాక సమ్మయ్య, గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య,తుళ్ళ రవి, తీగల సునీత గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో బిజెపి ఘన విజయం

● బిజేపీ గెలుపు చారిత్రాత్మకం ● అవినీతి పాలనను తిరస్కరించిన ఢిల్లీ ప్రజలు ● దేశంలో ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ ● కాంగ్రెస్ పార్టీకి మిగిలింది గుండు సున్నాయే ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు...నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ● రాజకీయాలలో మార్పు తెస్తానని అవినీతిలో కూరుకుపోయిన కేజ్రీవాల్ ● భవిష్యత్‌లో కూడా తెలంగాణా లో బిజెపి అధికారంలోకి వస్తుంది ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ● షాద్ నగర్ చౌరస్తాలో ఢిల్లీ విజయోత్సవాలు నిర్వహించిన బిజెపి శ్రేణులు ● టపాసుల మోతతో భాజపా శ్రేణుల సంబరాలు

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి08: ముందు నుండి ఉహించిన విధంగానే ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు షాద్ నగర్ ముఖ్య కూడలిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య నేతృత్వంలో బిజెపి విజయోత్సవాలను నిర్వహించి, అనంతరం స్వీట్లతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గుప్త, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి, మోహన్ సింగ్, పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, ఎంకనోళ్ల వెంకటేష్, మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపానను కోరుకున్నారని అందుకే బిజెపి కి పట్టం కట్టారని అన్నారు. ప్రియతమ నేత శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో 26 సంవత్సరాల తరువాత బిజెపి ఘన విజయం సాధించిందని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ రాజకీయాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అన్నా అజారే వెంట ఉంటూ వారి ముసుగులో రాజకీయాలలోకి వచ్చిన తర్వాత, కేజ్రీవాల్ నిజస్వరూపాన్ని ఢిల్లీ ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని, అదేవిదంగా తెలంగాణాలో ఉద్యమం ముసుగులో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నిజస్వరూపాన్ని తెలంగాణా ప్రజలు తెలుసుకోవడానికి పది సంవత్సరాలు పట్టిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో బీఆర్ఎస్ కు స్థానం లేదని అదేవిదంగా కాంగ్రెస్ యొక్క మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు అవినీతి పాలనను తిరస్కరించారని, ఢిల్లీ ప్రజలు అభివృద్ధి సుపరిపాలనను కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోతుందని అన్నారు. రాజకీయాలలో మార్పు తెస్తానని అధికారం లోకి వచ్చి అవినీతిలో కూరుకుపోయిన కేజ్రీవాల్ ను ఓటమి పాలు చేసారని, ఆప్ పార్టీ లో ఢిల్లీ ప్రజలు అందరిని ఓడించారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, భవిష్యత్ లో తెలంగాణా లో కూడా బిజెపి అధికారంలోకి రాబోతుందని, అదేవిదంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూఢిల్లీ ప్రజలు సుపరిపాలనకు పట్టం కట్టారని, అవినీతిని తిరస్కరించారని అన్నారు. భవిష్యత్ లో కూడా తెలంగాణా లో బిజెపి అధికారంలోకి వస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జె నర్సింహా, మహేందర్ రెడ్డి, రంగన్న, బాల్ రెడ్డి, సాయి గౌడ్, శివా నందు, గణేష్ నాయక్, నర్సింహా, పిట్టల నరేష్, గజ్జల ప్రవీణ్, విజయ్, గంగపూర్ సురేష్, కిషన్ నాయక్, రమణ, శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్,శంకర్ నాయక్, ఆంజనేయులు, నక్కల మల్లేష్, వివేక్, యాదగిరి , బిక్షపతి, దివిటి వెంకటయ్య తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అడ్రియాల లాంగ్ వాలు ప్రాజెక్టుని సందర్శించిన మంథని కోర్ట్ జడ్జి

తొలి అక్షరం/రామగిరి: మంథని కోర్టు జడ్జి యం. స్వాతి అడ్రియాల లాంగ్ వాలు ప్రాజెక్టు ని సందర్శించటం జరిగింది వారికి ప్రాజెక్టు ఆఫీసర్ కె. నాగేశ్వర్ రావు పుష్ప గుచ్చంతో సాదరంగా ఆహ్వానం పలికినారు. అలాగే వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మరియు మైన్ యొక్క పనితీరును వివరించటం జరిగింది. తదనంతరం యం. స్వాతి అడ్రియాల మైన్ అండర్ గ్రౌండ్ లో లాంగ్వాల్ యంత్రాల పనితీరు ను సందర్శించినారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్. యాదయ్య మరియు ఆర్ జి త్రీ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్ పాల్గొన్నారు.

ఢిల్లీలో బిజెపి విజయం... మండల కేంద్రంలో విజయోత్సవాలు

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాయిని అనూష - అశోక్ ఆధ్వర్యంలో ఢిల్లీ కోట గడ్డమీద 27 సంవత్సరాల తర్వాత కాషాయ కమలం జెండా ఎగిరిన శుభ సందర్భంగా, నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. బాణసంచా కాల్చుకుంటూ మిఠాయిలు పంచడం జరిగింది. ప్రపంచ దేశ నాయకులు పొగిడినటువంటి మోడీని దుర్భాషలాడిన ప్రతి ఒక్క నాయకునికి చెంపపెట్టు లాంటిది ఈ విజయం లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్నటువంటి అమ్ ఆద్మీ పార్టీకి ప్రజలు కర్రి కాల్చి వాత పెట్టినట్టయింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య ,దామచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సింగారపు సురేష్, అంబాల రాంగోపాల్, రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్ లావుడియా శ్రీనివాస్ లావుడియాలపతి , కాసుల రంజిత్, కందుకూరి వెంకన్న, బొమ్మన పెల్లి జయప్రకాష్, మల్లం మల్లేష్, కుడి కాల సుధీర్, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు,అదేవిధంగా చిన్న కొర్పోల్ గ్రామంలో బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి స్వీట్లు పంచడం జరిగింది. మండల అధ్యక్షులు నాయిని అశోక్ మండల నాయకులు జమ్ముల సుధాకర్, మల్లేష్, ఇండ్ల యాకన్న, కొయ్యడ అశోక్, ఇండ్ల సతీష్, అన్నబోయిన రమేష్, అన్నబోయిన ప్రశాంత్, మారబోయిన మురళి, కేతిరి శేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తొలి సమావేశం

● దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం

● తొలి సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి08: సింగరేణి దేశం, రాష్ట్రం ప్రగతిలో చాలా కీలకమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని అసెంబ్లీ లో ప్రభుత్వ సంస్థల కమిటీ తొలి సమావేశం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు, కమిటీ సభ్యులు మక్కాన్ సింగ్ ఠాగూర్, సంజీవ రెడ్డి, తాత మధు, మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి, తోట లక్ష్మీ కాంత రావు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలకంగా అని పేర్కొన్నారు.సింగరేణి లాభాల బాటలో పయనిస్తూ అత్యధిక లాభాలను నమోదు చేయటం శుభపరిణామం అని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4,701 కోట్లు కాగా ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం కింద రూ.796 కోట్లను కార్మికులకు పంచడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం డీ.ఎం.ఎఫ్.టీ నిధులను, సి.ఎస్.ఆర్ నిధులను ప్రణాళిక బద్దంగా వాడుకోవాలని చెప్పారు. అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ బోర్డు ను పెట్టాలను కోరారు. అలాగే మెడికల్ బోర్డు లో ఉన్న ఖాళీలను నింపాలని కోరారు. అతి త్వరలో సింగరేణి ఏరియాలో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సందర్శించడం జరుతుందని తెలిపారు.కమిటీ తొలి సమావేశానికి ముందు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయిన వీర్లపల్లి శంకర్ అసెంబ్లీ లో తమ కార్యాలయం ను ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరామ్, తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి, అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు , అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బోనాల సాంబయ్య సరస్వతి కూతురు రుచిత- వంశి నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఎడ్ల వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహి పాల్ రెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, గండ్రకోటి దిలీప్ పాల్గొన్నారు.

ఒంటరి మహిళలే వారి టార్గెట్...

● మహిళల మెడలో నుండి బంగారు పూస్తేల గొలుసు లను దొంగతనం చేయు నేరస్తుల అరెస్టు ● అరెస్ట్ చేసిన శంషాబాద్ సిసిఎస్ మరియు షాద్ నగర్ పోలీసులు

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి08: ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వాళ్ళ మెడలో నుండి బంగారు పూస్తేల గొలుసులను దొంగతనం చేయు నేరస్తులను అరెస్టు చేసినట్టు శంషాబాద్ సిసిఎస్ మరియు షాద్ నగర్ పోలీసులు తెలిపారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం గత నెల జనవరి 5వ తేదీన మహబూబ్నగర్ పట్టణానికి చెందిన సద్దుల విజయలక్ష్మి తన తల్లిగారిళ్ళైనా మొగిలిగిద్ద గ్రామానికి వెళ్లడానికి ఆటోలో ఎక్కగా అదే ఆటోలో తన పక్కన కూర్చున్న వ్యక్తి మొగిలిగిద్ద గ్రామ సమీపానికి రాగానే ఆటోను ఆపి విజయలక్ష్మి మెడలో ఉన్న 2 1/2 తులాల బంగారు పుస్తెలతాడు గుంజుకుని, పరారవుతూ అక్కడ తన కోసం ఆగి ఉన్న ద్విచక్ర వాహనంపై ఇద్దరు పరారయ్యారు. ఇట్టి విషయాన్ని ఆమె షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించిన పోలీసులు శంషాబాద్ సిసిఎస్ పోలీసుల సహకారంతో సాంకేతిక సాక్షాల ఆధారంగా ఈనెల 7వ తేదీన నిందితులైన కర్నూలు జిల్లా నందికొట్కూరు కు చెందిన పవన్ కళ్యాణ్, కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా కు చెందిన జాషువా లను అరెస్టు చేసి విచారించగా నేరాన్ని అంగీకరించి ఇట్టి నేరాలకు పాల్పడిన నేరస్తులు ఇద్దరు ముందుగా బైక్ మీద దొంగతనము చేయవలసిన ప్రాంతానికి వెళ్ళి, అక్కడికి వెళ్ళిన తర్వాత అక్కడ చేరుకున్నాక ఆర్టిసి బస్ స్టాండ్ ఏరియాల లో ఒంటరి మహిళలను గమనించి అట్టి మహిళలు ఆటోలో ఎక్కి కూర్చున్నాక వారిద్దరిలో ఒక వ్యక్తి ఆమె తో పాటు ఆటో లో ఎక్కి, మరొక వ్యక్తి బైక్ మీద ఆటో వెనుకల లేదా ముందు వెళ్ళి ఆగి, ఆటో కొంత దూరం వెళ్ళాక అట్టి ఆటో లో కూర్చున్న వ్యక్తి ఆటో పక్కకు ఆపమని చెప్పి టార్గెట్ చేసిన మహిళా మెడ లో నుండి బంగారు పూస్తేల గొలుసులను గుంజుకొని పారిపోతామని పోలీసులకు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు నిందితుల వద్ద నుండి 2½ తులముల బంగారు పూస్తేల తాడు, రెండు మొబైల్ ఫోన్స్, పల్సర్ బైక్ ఏపి-13-కెజె-1952 నెంబర్ కలది, మరియు మూడు లక్షల రూపాయలు జప్తు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి సొమ్మును జప్త చేసుకున్న తర్వాత రిమాండ్ కు తరలించారు. కేసు చేదనకు సంబంధించి శంషాబాద్ డీసీపీ రాజేశ్, అడిషనల్ డిసిపి రామ్ కుమార్, సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి నరసింహ గౌడ్ ఐపీఎస్, ఏసీపీ శ్రీ శేషంక్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్, పవన్ గారు, సీసీఎస్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ బాబు, మరియు వారి సిసిఎస్ స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో కె. విజయ్ కుమార్, ఇన్.స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి ఎస్ వెంకటేశ్వర్లు డిఐ, క్రైం డిఎస్ఐ ఎస్ శరత్ కుమార్ మరియు క్రైమ్ టీం కానిస్టేబుల్లు అయిన మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్రపోషి%శీ%చినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు.

26న రంగారెడ్డి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి08: ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ పట్టణంలో జరిగే రంగారెడ్డి 26వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం నిరసనగా,రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలనే డిమాండ్ తో ఫిబ్రవరి10న ప్రజాసంఘాల ఛలో ఇందిరాపార్కు మహాధర్నా విజయవంతం చేయగలరు.షాద్ నగర్ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కె.వై.ప్రణయ్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడారు.కేంద్రం ఇటివల ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, అరకోర నిధులు కేటాయించి విద్యఅభివృద్ధి చేయకుండా, కార్పోరేట్, ప్రైవేటు రంగానికి విద్యను అప్పజెప్పే కుట్రలు చేస్తోందని కేంద్ర బడ్జెట్లో విద్యకుబడ్జెట్ నిధులు కోతలు పెట్టడాన్ని నిరసనగా అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఈ మహా ధర్నాకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి తీసుకుని వచ్చిన నూతన విద్యావిధానం అమలు చేయాలంటే దేశంలో 4లక్షల 82వేల కోట్లు అవసరం కాగా 1,25,000 కోట్లు అంటే కేవలం మొత్తం బడ్జెట్లో 2.32% మాత్రమే కేటాయింపు జరిపారు, జిడిపి లో 0.2% మాత్రమే నిధులు కేటాయించారు. విద్యను కార్పోరేట్ సెక్టార్ కోసం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మోడీ విద్యకు నిధులు ఇవ్వకుండా ఐఐటిలు, సెంట్రల్ యూనివర్శీటీలు,ఐఐఎం లకు కనీస నిధులు ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు ట్రైబల్ యూనివర్శీటీలకు నిధులు ఇవ్వలేదు. జిల్లాకో నవోదయ, ఏకలవ్య, పాఠశాలలు ప్రస్థావన లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా విద్యకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రానున్న బడ్జెట్లో 30% నిధులు కేటాయింపు చేయాలని, విద్యశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ లో రంగారెడ్డి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి: బి.శంకర్ ,జిల్లా కార్యదర్శి,భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా26వ మహాసభలు ఫిబ్రవరి 24,25 తేదీలలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బి.శంకర్ కోరారు. జిల్లాలో విద్యారంగ పరిస్థితి చర్చించి భవిష్యత్ పోరాటాలకు దిక్సూచి కోసం జిల్లాలో అన్ని స్థాయిలో మహాసభలు జరుపుకోని జిల్లా మహాసభలు షాద్ నగర్ లో జరుపుతున్నామని ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు, పురప్రముఖులు, ప్రజలు తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్ మెంట్స్, వసతిగృహాలు సమస్యలు, మెస్ ఛార్జీలు, ప్రైవేటు, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ కోసం తదితర తీర్మాణాలు ఈ మహాసభలలో చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలు శ్రీకాంత్, స్టాలిన్, అరుణ్, జిల్లా నాయకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌దేవరకొండ , రష్మిక బ్రేకప్

గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్ను కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

టైటిక్ కోసం రాజమౌలి కసరత్తు

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.

బాలకృష్ణని సత్కరించిన సినీ ప్రముఖులు..

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, కార్యదర్శి కె. అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉమర్జీ అనురాధ తదితర మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్‌లు, యూనియన్‌లు నందమూరి బాలకృష్ణని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.వారంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది అని తెలిపారు.

పీఆర్‌గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా : చైతన్య



'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.